# రాధాకృష్ణ

శ్రీమతి రాజేశ్వరిగారు

రాధ ఇల్లు. నాలుగిళ్లభవంతి పెద్దపెరడు. పెరట్లోని చిన్నపువ్వులవనం వొకవైపు గచ్చునుయ్యి. నాలుగుప్రక్కల ఆర్చికట్టిన చఖువపందిరి. ఒకప్రక్క గోవులసాల. సాలనిండా ఆవులూ పెయ్యలు కలసి మెలసీవుంటాయి. రాధ ఆవుపాలు తీస్తున్నాది. అప్పుడే కృష్ణుడు వీధితలుపు దడదడకొట్టి పిలుస్తున్నాడు.

రాధా! రాధా!

............

ఓ అత్తా! అత్తా!

............

యేవమ్మా అత్తా!

యెవరుమీరు పేరులేదూ.

నేను కృష్ణుణ్ని. తలుపుతియ్యి.

తీస్తానుండు.

వేగం తియ్యత్తా.

అలాగు పిలుస్తే నే తియ్యను.

మరేలాగత్తా.

............

అత్తా అని పిలవనా?

............

ఓ రాధా!

యేం ఇంతసేపూ అలాగు పిలవలేవూ?

మరిచిపోతానత్తా.

మళ్లా అలాగే?

లేదత్తా.

నాతో మాట్లాడకు.

కోపంవచ్చిందా రాధా?

..............

నేను మంచివాణ్ని కానూ రాధా.

..............

నా జట్టువుండవూ రాధా.

...............

పోనీ నేను వెళిపోతాను రాధా.

వద్దు కృష్ణా. నాకు కోపములేదు. వెళిపోకు.

మరి ఇంతసేపూ యెందుకు మాటాళ్లే.

వుట్టినే. నువ్వు నన్ను రాధా యని యెందుకు పిలవ్వు. అత్తాయని పిలుస్తే నేను పలకను. అత్తేమిటి కొత్త చక్కగా రాధాయని మంచి పేరుంటేను. నన్ను రాధా అనే రోజు పిలువు.

రాధా! అమ్మ నన్ను ఇక్కడికి రావద్దంది రాధా.

యేమీ యెందుకు రావద్దంది?

వూళ్లోవాళ్లంతా రోజూ నిన్నూ నన్నూ వెక్కిరిస్తున్నారట. అమ్మనిచూసి నవ్వుతున్నారట. అంచేత రావద్దంది రాధా.

నీవు రాకపోతే నా కీ ప్రపంచం ఎందుకు కృష్ణా. నీవులేని బ్రతుకు నిష్ఫలమేకాదా. నీవు యే దినమునుండీ ఇక్కడకు రావో చెప్పు. కృష్ణా! ఆ దినమే నా భారమైన జీవనము సుఖముగా చేసు చేసుకొంటాను. నా శరీరము వేరుగావుండుటచే అమ్మ నిన్ను రావద్దని ఆజ్ఞపెట్టింది. నీలో లీనమయిన నన్ను వేరుచేయువారు యెవరు కృష్ణా. నిన్ను ఇచ్చటకు రావద్దని చెప్పుటకు మీ అమ్మకు నేను యేమి అపకారముచేసినాను? ప్రపంచమును మనము మెప్పింపగలమా? అమ్మ రావద్దన్నదని నీవు రావా యేమి. కృష్ణా మాట్లాడవు. నిన్ను చూడని కన్నులు ప్రపంచమును యెట్లు చూడగలవు?

లేదు రాధా. ఆమె అటుల చెబుతుందని చెబుతున్నాను కాని నేను రానలేదు. నిన్ను చూడక నేను ఒక్కనిమిషమైననూ గడుపలేనని నాకు తెలియదా రాధా. నాపై నేల లేనిపోని నిష్టూరాలు. రాధా ఆకలేస్తోంది రాధా. చూడు. కడుపు యెలాగు యేడుస్తోందో. నీకు జాలిలేదూ నా

మీద. పోనీ రాధా. అయితేను నేను వెళ్లిపోతాను. నాకు ఇక్కడేకాని ఇంటిదగ్గిర పాలు పోయించవు రాధా. ఇయ్యవూ. అంద రిండ్లలోను నేను పాలు దొంగతనంగా తాగుతానని అమ్మతో చెప్పేరు రాధా. ఇందాకాను కామాక్షివాళ్లునూ. వాళ్లు వెళ్లిపోగానే అమ్మ నన్ను కొట్టింది రాధా. నీతో నామీద యెవరు యేమి నేరాలు చెప్పినా నీవు నన్ను యేమీ అనవు రాధా.

అబ్బా, ఇంతసేపూ ఆలోచించి యెంత కొంటె ప్రశ్న వేసేవో, నిజంచెప్పితే నా కేమిటిస్తావో చెప్పు.

యేమిటిస్తాను రాధా. ఒక్క ముద్దుయిస్తాను రాధా.

అబ్బా, రెండు ముద్దులు ఇస్తే చెప్పుతాను. ఇస్తావా కృష్ణా.

మెల్లిగా పెట్టుకుంటానంటే ఇస్తాను రాధా.

అమ్మకు నిన్ను తన అదుపుఆజ్ఞలలో వుంచుకుందామని కోర్కె. నాకేమొ నిన్ను పూజిద్దామని. నీ కోర్కెలు యెటువంటివయినా నెరవేరుద్దామనీ. నీవు లేని జన్మనిరర్థకమనీ నేను తలుస్తాను. నీవు పరమేశ్వరుడవని నాభావన. కలలోనైనా నే సేవచేయుటకే నా హృదయము పరుగులు పెట్టుచుండును. నీవే నా తల్లివి. తండ్రివి. భర్తవు. దేవుడవు. కృష్ణా! మీ అమ్మ చాల అదృష్టవంతురాలు. యెల్లప్పుడు ఆమె కండ్లయెదుటనే నీ వుందువు. రోజునకు రెండు మూడుసార్లు నాకు ముఖము చూపించుటకు యెంతో మురిపించుచుందువు. కృష్ణా! యెంత నిర్భాగ్యపు బ్రతుకు నాది.

రాధా ఆకలేస్తోంది రాధా. పాలు ఇయ్యవూ. మళ్లా అమ్మకూడా వస్తుంది రాధా. అమ్మవస్తే లేనని చెప్పు. ఇంటిదగ్గిర పాలు అమ్మ తాగమంటుంది రాధా. ఇంటిదగ్గిర పాలు నాకు పోయించవు రాధా.

పద పెరట్లోకి పాలుతీసి వలకబోస్తాను.

యేంరాధా నా కియ్యవూ. వొలకబోస్తావు. నా కియ్యవూ పాలు. రాధా చెప్పవూ?

యెక్కడా నీ చిన్నబొజ్జలో వలకపోస్తాను పద.

............

అబ్బ కదపకు రాధా. పాలు ఒలికిపోతాయి రాధా.

............

అబ్బ! వేడిగా వూపిరి సలుపనియ్యవు రాధా.

............

అమ్మ ముద్దు పెట్టుకుంటే చల్లగావుంటుంది. నువ్వు పెట్టుకుంటే వేడిగావుంటుందేమీ రాధా.

అన్నా యెప్పుడూ ఇలాంటి ప్రశ్నలే నువ్వు వేస్తావు.

రాధా.

.........  ..

ఓ......రాధా.

రాధమ్మా.

.........

కృష్ణాదాంగో.

.........

వోయి. వాస్తున్నా. వుండండి.

రాధా! కృష్ణుడు వచ్చేడా.

ప్రొద్దుటినుండీ రాలేదోదినా.

వాడితో సాలలేకుండా వున్నానమ్మా.

చిన్నపిల్లడు మనమే అలాగు అంటే యెలాగు చెప్పండీ.

యేమయినా రాధా, నీకు కృష్ణుడంటె చాల ప్రేమ. వాణ్ని యెప్పుడూ వెనకేసుకొనే మాట్లాడుతావు. ఇక్కడికిగాని వస్తే ఇంటికిపంపు.

ఆలాగే లెండి.

.........

బాగా చెప్పేవత్తా.

............

రాధా దాగుడుమూతా లాడుకుందాం.

కృష్ణా, నా దేముడు యెవరూ?

నేనే రాధా!